మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

● కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ రూరల్, మార్చి 15: ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే.ఉద్దండు శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్‌నాయుడు, నాయకులు వేమూరి వరదారావు, మామిడి సైదులు, పెండెం శ్రీను, అబ్బురాములు, ఎస్కే.జానీపాషా, పోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్‌లను ప్రోత్సహిస్తే కఠిన శిక్షలు : ఎస్పీ నరసింహ

మునగాల: విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎస్పీ

సూర్యాపేట టౌన్, మార్చి 15: యువత, విద్యార్థులు బెట్టింగ్ యాప్‌లు, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తే కఠిన శిక్షలు తప్పవని ఎస్పీ కె.నరసింహ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ పేయింగ్ గేమ్స్ ఆడి ఎంతో మంది ఆర్థికంగా నష్టాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తే ఊపేక్షించేది లేదని పేర్కొన్నారు. ఇలాంటి కార్యకలాపాలపై డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

వీక్లీ పరేడ్ పరిశీలన

జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్‌ను ఎస్పీ కె.నరసింహ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీక్లీ పరేడ్ ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదపడుతుందని అన్నారు. ఫిట్‌నెస్‌ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ జనార్ధన్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, ఆర్ఐలు, ఆర్ఎస్ ఐలు పాల్గొన్నారు.

పరీక్షల భయాన్ని వీడాలి

మునగాల: విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్పీ కె.నరసింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పదో తరగతి పరీక్షలపై ఎస్పీ అవగాహన కల్పించి మాట్లాడారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కంపాస్ బాక్స్‌లు పంపిణీ చేశారు. అనంతరం మునగాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

నడిగూడెం: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ నరసింహ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు అజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ పెట్రోల్ పోశారని వాహనదారుడి ఆందోళన

గరిడేపల్లి, మార్చి 15: కల్తీ పెట్రోల్ పోశారని ఓ వాహనదారుడు మండల పరిధిలోని కీతవారిగూడెం హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద శనివారం ఆందోళనకు దిగాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామానికి చెందిన కీసర నరేశ్ కోదాడ పట్టణంలో ఓపెన్ డిగ్రీ పరీక్ష రాసేందుకు వెళ్తూ మార్గం మధ్యలో కీతవారిగూడెం హెచ్‌పీ బంక్‌లో రూ.200 పెట్రోల్ కొట్టించాడు. అక్కడి నుంచి కోదాడ వెళ్తుండగా రాయినిగూడెం వద్ద బైక్ ఆగిపోయింది. ఎంతకూ స్టార్ట్ కాక పోవడంతో అక్కడే వదిలేసి పరీక్షకు వెళ్లాడు. తిరిగి వచ్చి పెట్రోల్ బంక్ యాజమాన్యంతో కల్తీ పెట్రోల్ పోశారంటూ వాగ్వాదానికి దిగాడు. దీంతో బంక్ యాజమాన్యం మెకానిక్ వద్ద రిపేర్ చేయించడంతో ఆందోళన విరమించాడు.

'ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి'

పాలకవీడు, మార్చి 15: కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఆరు గ్యారెంటీల అమలులో తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రశ్నించే గొంతుకులపై కేసులు పెట్టడం, చట్ట సభల్లో ప్రశ్నించే వారిని సస్పెండ్ చేయడం తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై ఏ మాత్రం పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నడిగూడెం: విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు

నడిగూడెం, మార్చి 15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురు, బాలికల పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోన గిరి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కాసాని సతీశ్, జలీల్, తంగేళ్ల లింగయ్య, పుట్టపాక ఉదయభాస్కర్, కన్నెబోయిన మురళీకృష్ణ, అమరబోయిన సైదారావు, నక్కా మహేశ్, చందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండల పరిధిలోని నారాయణపురం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు అయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గుజ్జుల నరసింహారెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ జానిమియా, పాఠశాల చైర్‌పర్సన్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★హైదరాబాద్ నుండి 35 కి.మీ. ఫ్యూచర్ సిటీ
శ్రీశైలం హైవే మహేశ్వరంలో 100 చ.గజాల ప్లాట్ కేవలం రూ. 6 లక్షలు మాత్రమే, స్పాట్ రిజిస్ట్రేషన్,
విప్రో సెజ్ ప్రక్కన. Cont: 8008091512.
NT-329227

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న శ్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ఉమ్మగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | హుజూర్‌నగర్: 9182777638

ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

● బీఆర్ఎస్ నాయకులు

మద్దిరాలలోని సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న శ్రేణులు

సూర్యాపేట టౌన్, మార్చి 15: ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సూర్యాపేట పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దళిత స్పీకర్‌ను అవమానించారనే నెపంతో ప్రశ్నించే గొంతుకను నొక్కేయడం దుర్మార్గమన్నారు. సస్పెన్షన్‌కు భయపడమని, ప్రజలు మీ దుర్మార్గపు చర్యలను గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్టకిశోర్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, వల్దాస్ జాని(జే), బత్తుల రమేశ్, ఆకుల లవకుశ, కెక్కిరేణి నాగయ్య, ఎస్.కె.రఫీ, బొమ్మగాని శ్రీనివాస్, ఎస్కే.బాషామియా, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, బత్తుల ప్రసాద్, ముద్దం కృష్ణారెడ్డి, బెల్లంకొండ యాదగిరి, బ్రహ్మంగౌడ్, కోడి రవి, మాజీ సర్పంచ్ రజిత సుధాకర్, మాజీ ఎంపీటీసీ దామిడి మంజుల, షేక్ బషీరుద్దీన్, కానాల మల్లారెడ్డి, మడ్డి రమేశ్, గుండు లింగయ్య, సుదగాని పాపయ్య, జలగం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ మండలంలోని అన్ని గ్రామాల్లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భిక్షం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నగిరె సుదర్శన్, కుంట్ల సుదర్శన్‌రెడ్డి, ఉయ్యాల రవి, మామిడి కిరణ్, నర్ర పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్‌రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 29 గ్రామాల్లో రైతులు, బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, పరెడ్డి సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగేశ్వర్‌రావు, మీసాల నాగయ్య, దాసరి శ్రీను, ఒగ్గు గోపి, కట్ల నాగార్జున, జుట్టుకొండ గణేశ్, నెమ్మాది నగేశ్, ధారావత్ రేచల్, నాగేందర్, భూక్యా సైదా తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూరినేని నర్సింహారావు, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, పాతూరి లింగారెడ్డి, వడ్డాణం మధుసూదన్, దామెర్ల వెంకన్న, శిరంశెట్టి వెంకన్న, భూసాని ఉమామహేశ్వర్, సూరారపు రాజు, సుంచు అవిలయ్య, వెంకన్న, రవి పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏఐతో విద్యా ప్రమాణాలు మెరుగు

● అదనపు కలెక్టర్ రాంబాబు

చివ్వెంల: ఏఐ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

చివ్వెంల, మార్చి 15: ఏఐతో విద్యా ప్రమాణాలు మెరుగు పడుతాయని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ హైస్కూల్‌లో ఏఐ (కృత్రిమ మేధ) ల్యాబ్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులు బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లీష్ నేర్చుకోవడంతో పాటు వారిలో విద్యా ప్రమాణాలు మెరుగు పర్చడానికి ఏఐ బోధన ఎంతో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండలంలోని వర్దాపురం ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను ఎంఈఓ వెంకటాచారి, కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.శశిరెడ్డి ప్రారంభించారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ బచ్చలకూరి రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని వెలిదండ, రాయినిగూడెం, గానుగబండ ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్‌లను ఎంఈఓ చక్రునాయక్ ప్రారంభించారు. హెచ్ఎంలు ఎం.సువర్ణ, కె.కనకయ్య, ఎస్.నాగమణి, పిచ్చయ్య, ఉపాధ్యాయులు ఎం.చంద్రయ్య, బి.పద్మ, బాలసైదిరెడ్డి, జానకిరెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండల పరిధిలోని తొండ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను తాసీల్దార్ హరిప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, నోడల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'రుణాలను సకాలంలో చెల్లించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు పీడీ సురేశ్‌కుమార్

అనంతగిరి, మార్చి 15: మహిళా సంఘాల సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ అదనపు పీడీ సురేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో వీఓఏలు, సీసీఎస్‌లతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణాలు తీసుకున్న వారు సక్రమంగా చెల్లిస్తేనే సమభావన సంఘాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మొండి బకాయిల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఈ నెల 25వ తేదీలోపు వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీఎం లక్ష్మి పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

● జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

చివ్వెంల, మార్చి 15: వరిలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని గాయంవారిగూడెంలో వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. గత వారం రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి చలి పెరగడంతో అగ్గి తెగులు వృద్ధి చెందుతుందని, గుర్తించిన వెంటనే నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పొలం గట్ల మీద ఉన్న కలుపు మొత్తాన్ని తీసేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఏఈఓ శైలజ, రైతులు బానోత్ సోమాని, హేమ, వెంకన్న, జామ్లా పాల్గొన్నారు.

చివ్వెంల ఎస్ఐపై అసత్య ప్రచారం : సీఐ రాజశేఖర్

సూర్యాపేట టౌన్, మార్చి 15: తన కుమారుడిపై కేసు అయిందన్న కారణంతోనే చివ్వెంల మండలం కుడకుడ గ్రామానికి చెందిన వల్లాల రమణ స్థానిక ఎస్ఐ మహేశ్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారని సూర్యాపేట రూరల్ సీఐ జి.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 12న కుడకుడ గ్రామానికి చెందిన వల్లాల శివరామకృష్ణ కత్తితో తమ ఇంట్లోకి ప్రవేశించి తాను కట్టే గోడకు అడ్డం వస్తే చంపుతానని బెదిరించి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశాడని కొత్త శైలజ అనే మహిళ శివరామకృష్ణపై ఫిర్యాదు చేసిందని, ఈ మేరకు కేసు నమోదు చేసిన చివ్వెంల ఎస్ఐ విచారణ నిమిత్తం శైలజ ఇంటి వద్దకు వెళ్లారని వివరించారు. వల్లాల రమణ తన కుమారుడు శివకృష్ణపై కేసు నమోదు అయిందన్న కారణంతో అధికారులను తప్పుదోవ పట్టించేందుకు అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. వల్లాల శివరామకృష్ణ, అతడి కుటుంబ సభ్యులపై 2024లో కూడా కేసు నమోదైందని తెలిపారు. రమణను ఎస్ఐ దూషించలేదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

అర్వపల్లి: అంజయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి, మార్చి 15: మండలంలోని కాసర్లపహాడ్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బందెల అంజయ్య ఇటీవల మరణించారు. శనివారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు 75 కేజీల బియ్యం, రూ.5 వేలు అంజయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బందెల గోవర్ధన్, లొడంగి లింగరాజు, మెండె సురేశ్, సాయిలు, మధు, సైదులు, మహేశ్, అంతయ్య, రాము, కసనబోయిన వెంకన్న, సత్తయ్య, నవీన్, నరేశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి: తాటిపాముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పగిడిమర్రి పురుషోత్తం తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు కోటగిరి నరేశ్, ఎర్ర సుధాకర్, కారుపోతుల అంజయ్య, ఎర్ర శ్రీనివాస్, నాయిని మల్లయ్య, పొట్టి ఎల్లయ్య, కొమరయ్య, దయా యాదవ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుమలగిరి, మార్చి 15: బైక్ అదుపు తప్పి కిందపడడంతో తీవ్రగాయాల పాలై ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కటారి నర్సింహ(35) శుక్రవారం రాత్రి మండల పరిధిలోని వెలిశాల గ్రామం నుంచి తిరుమలగిరి వెళ్తుండగా బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. నర్సింహను స్థానికుల సహకారంతో సూర్యాపేట దవాఖానకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

'అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు'

చింతలపాలెం, మార్చి 15: అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అంతిరెడ్డి హెచ్చరించారు. శనివారం మండలంలోని దొండపాడు గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనుమతులు ఉంటేనే ఇసుక తరలించాలని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, మార్చి 15: కోదాడ పట్టణ పరిధి బాలాజీ నగర్‌లో నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు జరుగుతున్నందున ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు బాలాజీ నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ బానోత్ నరసింహనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఐకి బీఆర్ఎస్ నాయకుల సన్మానం

కోదాడ రూరల్, మార్చి 15: కోదాడ పట్టణ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్‌నాయక్‌ను శనివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే.నయీం ఆధ్వర్యంలో నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్‌గౌడ్, నాయకులు సంగిశెట్టి గోపాల్, చీమ శ్రీనివాసరావు, కర్ల సుందర్‌బాబు, బచ్చలకూరి నాగరాజు, దొంగల శ్రీను, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య, ఆర్ట్స్ జాని, గంధం శ్రీను పాల్గొన్నారు.

మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్

సూర్యాపేట అర్బన్, మార్చి 15: తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సుంకరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.

షార్ట్ సర్క్యూట్ ప్రమాద బాధిత కుటుంబానికి సాయం

పెన్‌పహాడ్, మార్చి 15: మండల పరిధిలోని నూర్జహాన్‌పేట గ్రామంలో శుక్రవారం రాత్రి జర్పుల సైదులు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమై ఇంట్లోని సామగ్రి మొత్తం కాలిపోయింది. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు పెన్‌పహాడ్ తాసీల్దార్ లాలునాయక్ శనివారం బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం, 10 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ లాలునాయక్ మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిని కోల్పోయిన జర్పుల సైదులు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఆయన తెలిపారు.

క్షయ నిర్మూలనే లక్ష్యం : డీఎంహెచ్ఓ కోటాచలం

మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కోటాచలం

నేరేడుచర్ల, మార్చి 15: క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా కృషి చేస్తున్నామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కోటాచలం అన్నారు. శనివారం నేరేడుచర్ల పీహెచ్‌సీలో భారతి రంగ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ సొసైటీ (బ్రోజ్) సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. చెడు వ్యసనాల ద్వారా రోగనిరోధకశక్తి లోపించి క్షయ వ్యాధి వస్తుందని తెలిపారు. జిల్లాలో మందులు కొరత లేదని, వైద్యాధికారుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ జయమనోరి, వైద్యాధికారి నాగిని, బ్రోజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకట శ్రీధర్ పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ కుట్రపూరిత చర్య : బీఆర్ఎస్ లీగల్ సెల్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు అయోధ్య

సూర్యాపేట టౌన్, మార్చి 15: గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు ఉన్నాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ప్రశ్నించినందుకు దళిత స్పీకర్‌ను అవమానించారంటూ అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరిత చర్య అని బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, న్యాయవాదులు దావుల వీరప్రసాద్‌యాదవ్, తలమల్ల హసేన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్పీకర్ కుటుంబానికి పెద్ద అని, అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరడాన్ని తప్పు పడుతూ కుట్రపూరితంగా బడ్జెట్ సమావేశాల నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి దళిత వ్యతిరేకి అన్నట్లుగా చూపి దళిత సంఘాలను ఉసిగొల్పి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు నీళ్లు లేవని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని అసెంబ్లీ